Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

గురువారం 23-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 311 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు



2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆలయ ద్వారాలు మంగళవారం ఉదయం సరిగ్గా 8 గంటలకు భక్తుల దర్శనం కోసం తెరుచుకున్నాయి. అక్షయ తృతీయ శుభ ఘడియల్లో వేద మంత్రోచ్చారణలు, శంఖారావాల మధ్య బాబా కేదార్‌నాథ్ ఆలయ కపాటాలు తెరుచుకోవడంతో చార్‌ధామ్ యాత్రలో కీలక ఘట్టం ప్రారంభమైంది. ఈ మేరకు ఆలయాన్ని దాదాపు 51 క్వింటాళ్ల వివిధ రకాల స్వదేశీ, విదేశీ పూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో విషాదం

### మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు కన్నుమూత



2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు బుధవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, శనివారం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాదెండ్ల భాస్కర్ రావు కుమారుడు నాదెండ్ల మనోహర్ కూటమి ప్రభుత్వంలో పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల మంత్రిగా కొనసాగుతున్నారు.

నాదెండ్ల జీవిత, రాజకీయ ప్రస్థానం..

నాదెండ్ల భాస్కరరావు 1935, జూన్ 23న గుంటూరులో జన్మించారు. 1958లో ఆయన లలిత భాస్కరరావును వివాహం చేసుకోగా, వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## 2034 నాటికి హైదరాబాద్ 'నెట్ జీరో సిటీ'

### ధరిత్రి దినోత్సవ వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక పిలుపు




2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): ప్రకృతిని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం జీవరాశి మనుగడకు అత్యంత ఆవశ్యకమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సందేశమిస్తూ, 2034 నాటికి హైదరాబాద్‌ను కర్బన ఉద్గార రహిత నగరంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు.కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చిన ఆయన, పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణలో మూడు జోన్ల వారీగా 'గ్రీన్ స్ట్రాటజీ'ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

# మళ్లీ జనంలోకి గులాబీ బాస్

# జిల్లాల పర్యటనలకు రెడీ

- జగిత్యాల నుంచి స్టార్ట్
- రాష్ట్రవ్యాప్తంగా టూర్
- ఎన్నికలే టార్గెట్
- కాంగ్రెస్‌పై దూకుడు
- 27న కీలక భేటీ
- తెలంగాణ భవన్‌లో మీటింగ్
- రజతోత్సవ ముగింపు సభ
- పార్టీ బలోపేతంపై ఫోకస్
- సభ్యత్వ డ్రైవ్ వేగం
- యువతపై ప్రత్యేక దృష్టి
- వరంగల్‌లో తదుపరి సభ



న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం):

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఇక నుంచి ప్రజల్లో ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జగిత్యాల సభతో ప్రజల్లోకి వచ్చిన కేసీఆర్.. ఇక నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల సభతో వచ్చిన మైలేజీతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేండ్లు పూర్తవుతున్నందునా.. ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చామని.. ఇక ఊరుకునేది లేదంటూ ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు పార్టీని సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

27న హైదరాబాద్ కీలక సమావేశం

పార్టీ బలోపేతం, భవిష్యత్ వ్యూహాలపై దృష్టి సారిస్తూ ఈ నెల 27న మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ముఖ్య సమావేశాన్ని కేసీఆర్ నిర్వహిస్తున్నారు. అదే రోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవం కావడం.. రజతోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమాన్ని సైతం నిర్వహించనున్నారు. పార్టీ రజతోత్సవ సంబురాల ముగింపును పురస్కరించుకుని కేసీఆర్ అధ్యక్షతన ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పార్టీకి చెందిన ముఖ్య నేతలందరినీ ఆహ్వానించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లను సైతం ఈ భేటీకి ఆహ్వానించినట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

మిగతాది 2 లో..

## శవరాజకీయాలు మంచిది కాదు

### ఇకనైనా మానుకోండి: మంత్రి సవిత వార్నింగ్



2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మంత్రి సవిత. తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌కు కేవలం దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే తెలుసని, ఆయన ఇకనైనా తన "సైకో" ఆలోచనలను మానేయాలని హితవు పలికారు. వైసీపీ గుర్తు ఫ్యాన్ కాదని, అది నరకడానికే పనికొచ్చే గొడ్డలిగా మారిపోయిందని ఆమె ఎద్దేవా చేశారు. కేవలం అధికారం, కుర్చీ కోసం సొంత మనుషులను కూడా బలితీసుకోవడానికి జగన్ వెనుకాడరని మంత్రి సవిత ఆరోపించారు.

హత్యకు గురైన పెద్దదస్తగిరి కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి సవిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. "జగన్ ఏం చెబితే ఆ అరాచకాలన్నీ చేశాం.. కానీ చివరికి నా భర్త శవాన్ని గిఫ్ట్‌గా పంపారు" అని పెద్దదస్తగిరి భార్య ఆవేదన చెందుతుంటే చూడటం బాధాకరమని పేర్కొన్నారు. నమ్మిన వారిని వాడుకుని వదిలేయడం జగన్ నైజమని, ఆ కుటుంబం పడుతున్న బాధకు జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఖర్గే వ్యాఖ్యలపై కేంద్రం ఆగ్రహం

### ప్రధానిని 'ఉగ్రవాది' అనడం పై ఈసీకి ఫిర్యాదు



2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోని చివరి రోజు సంచలనంగా మారింది. చెన్నైలో జరిగిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అంటూ తీవ్ర ఆరోపణలు చేయడం కలకలంగా మారింది. ఏఐఏడీఎంకే వంటి పార్టీలు సమానత్వం, న్యాయాన్ని నమ్మని మోడీ వంటి వ్యక్తితో ఎలా జతకడతాయని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

## కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట

### పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు సంచలన తీర్పు




2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంశంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు లకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఇరు పక్షాల వాదనలు సుదీర్ఘంగా విన్న జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం కాళేశ్వరం ఎత్తిపోతలపై కమిషన్ ఏర్పాటును సమర్థిస్తూ.. అది చట్టబద్ధమేనని తెలిపింది.

## ఇప్పుడే వస్తామని వెళ్లి తిరిగి రాలేదు

### ఆర్టీసీ జేఏసీ నేతలపై పొన్నం సంచలన వ్యాఖ్యలు



2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె కొనసాగుతున్న వేళ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీతోని ఏర్పాటు చేసి జేఏసీ నేతలను చర్చలకు ఆహ్వానించామన్నారు. సమావేశంలో నాలుగు గంటలపాటు విన్న నేతలు ఇప్పుడే వస్తామని మీటింగ్ నుంచి బయటకు వెళ్ల తిరిగి రాకపోగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సమ్మెకు పిలుపు ఇచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నామనడం పొరపాటు అని కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 వెంటనే పరిష్కారం చేయదగినవేనని వీటిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికలనే అంశం పెండింగ్‌లో ఉందని స్పష్టం చేశారు.

## ప్రియుడిని సజీవదహనం చేసిన ప్రియురాలు



2 లో

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): ప్రేమించిన యువకుడిని ఇంట్లో ఎవరూ లేరని పిలిచి పెట్రోల్ పోసి తగలబెట్టింది ఓ ప్రియురాలు. ఈ షాకింగ్ ఘటన బెంగళూరులోని బైదరహళ్లిలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక టెలికాం స్టోర్‌లో పనిచేసే ప్రేరణ (27), అదే స్టోర్‌లో పనిచేసే కిరణ్ గత ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
గురువారం 23-04-2026

# తెలుగు రాష్ట్రాల్లో విషాదం

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

ఒక కుమారుడు నాదెండ్ల మనోహర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతుండగా.. మరో కుమారుడు వృత్తిరీత్యా న్యాయవాదిగా ఉన్నారు. భాస్కరరావు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బీఏ, ఎల్ఎల్బీ పట్టాలు పొందారు. 1978 రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1978 నుంచి 1982 వరకు నాదెండ్ల భాస్కరరావు.. మర్రి చెన్నారెడ్డి, టి.అంజయ్య మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేశారు.

తెలుగుదేశంలో కార్చిచ్చు! నెల రోజులు సీఎంగా..

ఆ తదనంతర పరిణామాలతో తెలుగుదేశం పార్టీలో చేరిన నాదెండ్ల భాస్కర్ రావు, ఎన్టీఆర్ ప్రభుత్వంలోనూ అత్యంత కీలకంగా వ్యవహరించారు. ఎన్టీఆర్ అమెరికాలోని టెక్సాస్‌లో గుండెకు ట్రిపుల్ బైపాస్ శస్త్రచికిత్స చేయించుకోవడానికి వెళ్లిన సమయంలో.. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో తన వర్గ ఎమ్మెల్యేలతో నాదెండ్ల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 11వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

ఎన్టీఆర్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత 'ధర్మయుద్ధం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపట్టారు. ఆ తర్వాతి పరిణామాల నేపథ్యంలో నాదెండ్ల భాస్కరరావు సీఎం పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. వెంటనే అప్పటి గవర్నర్ రాంలాల్‌ను కేంద్ర ప్రభుత్వం వెనక్కి పిలిపించింది. అదే సమయంలో ఎన్టీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా నియమించింది. ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగిన వెంటనే నాదెండ్ల భాస్కరరావు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. 1998లో ఖమ్మం నుంచి కాంగ్రెస్ తరపున లోక్‌సభకు పోటీ చేసి గెలిచారు. 2019లో అమిత్ షా సమక్షంలో బీజేపీలో చేరారు. వయోభారం కారణంగా గత కొంతకాలంగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.

# శవరాజకీయాలు మంచిది కాదు

## ఇకనైనా మానుకోండి: మంత్రి సవిత వార్నింగ్



న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మంత్రి సవిత. తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌కు కేవలం దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే తెలుసని, ఆయన ఇకనైనా తన "సైకో" ఆలోచనలను మానేయాలని హితవు పలికారు. వైసీపీ గుర్తు ఫ్యాన్ కాదని, అది నరకడానికే పనికొచ్చే గొడ్డలిగా మారిపోయిందని ఆమె ఎద్దేవా చేశారు. కేవలం అధికారం, కుర్చీ కోసం సొంత మనుషులను కూడా బలితీసుకోవడానికి జగన్ వెనుకాడరని మంత్రి సవిత ఆరోపించారు.

మంత్రి సవిత భావోద్వేగ వ్యాఖ్యలు

హత్యకు గురైన పెద్దదస్తగిరి కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి సవిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. "జగన్ ఏం చెబితే ఆ అరాచకాలన్నీ చేశాం.. కానీ చివరికి నా భర్త శవాన్ని గిఫ్ట్‌గా పంపారు" అని పెద్దదస్తగిరి భార్య ఆవేదన చెందుతుంటే చూడటం బాధాకరమని పేర్కొన్నారు. నమ్మిన వారిని వాడుకుని వదిలేయడం జగన్ నైజమని, ఆ కుటుంబం పడుతున్న బాధకు జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. శవాల మీద రాజకీయాలు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని మంత్రి సవిత విమర్శించారు.

ఇకనైనా మానుకోండి..

ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని మంత్రి సవిత హెచ్చరించారు. పెద్దదస్తగిరి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని ఆమె ప్రశ్నించారు. బాధితులను పరామర్శించకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాకులాడటం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా వినాశకర ఆలోచనలు పక్కనపెట్టి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# త్రిస్సూర్ బాణాసంచా దుర్ఘటన

## రాష్ట్ర స్థాయి విపత్తుగా ప్రకటించిన ప్రభుత్వం

న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): కేరళం రాష్ట్రంలోని త్రిస్సూర్ జిల్లా ముందతికోడ్‌లో జరిగిన భయంకరమైన బాణాసంచా నిల్వ పేలుడు ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే పదుల సంఖ్యలో గాయాలపాలు అయ్యారు. ఈ విషాద ఘటనను కేరళ కేబినెట్ 'ప్రత్యేక రాష్ట్ర స్థాయి విపత్తు' గా ప్రకటించింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ఆన్‌లైన్ కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ కోసం జస్టిస్ సి.ఎన్. రామచంద్రన్ నాయర్‌తో కూడిన ఏకసభ్య కమిషన్ ద్వారా జ్యుడీషియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.

సహాయక చర్యలు, పరిహారం

ఈ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వం మొత్తం రూ.14 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందనుంది. ఇందులో రూ.4 లక్షలు ాణ=ఖీ నుంచి, మిగిలిన రూ.10 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేస్తారు. అలాగే గాయపడిన వారికి విపత్తు సహాయ నిధి కింద అర్హత ఉన్న మొత్తంతో పాటు, అదనంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుంది. అలాగే, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఆరు నెలల పాటు అయ్యే వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. పేలుడు ధాటికి దెబ్బతిన్న సమీపంలోని ఇళ్ల నష్టాన్ని అంచనా వేసి, త్వరితగతిన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ పేలుడులో ఇప్పటివరకు సుమారు 14 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. రాబోయే 'త్రిస్సూర్ పూరం' పండుగ కోసం బాణాసంచా సిద్ధం చేస్తున్న సమయంలో ఈ ఘోరం జరిగినట్లు అధికారులు తెలిపారు.

# ఖర్గే వ్యాఖ్యలపై కేంద్రం ఆగ్రహం

## ప్రధానిని 'ఉగ్రవాది' అనడం పై ఈసీకి ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి



ఖర్గే చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని, ఇది కేవలం వ్యక్తిగత అవమానం మాత్రమే కాదని, దేశ ప్రజాస్వామ్య సంస్థలపై జరిగిన దాడి అని అభివర్ణించారు. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (వీజజ) స్పష్టంగా ఉల్లంఘించడమేనని పేర్కొంటూ బీజేపీ ప్రతినిధి బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఖర్గేపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఆయన ప్రచారంపై నిషేధం విధించాలని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు.

మోడీ ఉగ్రవాది వ్యాఖ్యలపై ఖర్గే వివరణ

ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలతో వివాదం ముదరడంతో ఖర్గే తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తాను మోడీని 'ఉగ్రవాది' అని శాబ్దిక అర్థంలో అనలేదని, ఈడీ, ఐటీ, సీబీఐ వంటి సంస్థలను అడ్డం పెట్టుకుని ఆయన ప్రత్యర్థులను 'టెర్రరైజ్' (భయభ్రాంతులకు గురిచేయడం) చేస్తున్నారనే అర్థంలో అన్నానని స్పష్టం చేశారు. అయితే బీజేపీ మాత్రం ఈ వివరణను అంగీకరించడం లేదు.

# ఇప్పుడే వస్తామని వెళ్లి తిరిగి రాలేదు

## ఆర్టీసీ జేఏసీ నేతలపై పొన్నం సంచలన వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె కొనసాగుతున్న వేళ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీతోని ఏర్పాటు చేసి జేఏసీ నేతలను చర్చలకు ఆహ్వానించామన్నారు. సమావేశంలో నాలుగు గంటలపాటు విన్న నేతలు ఇప్పుడే వస్తామని మీటింగ్ నుంచి బయటకు వెళ్ల తిరిగి రాకపోగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సమ్మెకు పిలుపు ఇచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్?లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నామనడం పొరపాటు అని కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 వెంటనే పరిష్కారం చేయదగినవేనని వీటిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికలనే అంశం పెండింగ్‌లో ఉందని స్పష్టం చేశారు.

విధుల్లో చేరండి:

ఆర్టీసీ జేఏసీ నేతలు నిరసన తెలపవచ్చు.. మిగతా వారు విధుల్లో చేరాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. పేదల ప్రయాణాలకు ఆర్టీసీ కార్మికులు ఇబ్బందులు కలగజేయవద్దని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా డిమాండ్లు పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. ఆర్టీసీ పరిరక్షణ, ప్రజా శ్రేయస్సు కోసం కార్మికులు సమ్మె విరమించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. సమస్యకు సమ్మె పరిష్కారం కాదన్నారు. కార్మికుల సమస్య పరిష్కారానికి కమిటీ వేసి నాలుగు వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించామన్నారు. ఉద్యోగం చేసే వారు తమ నిజమైన సమస్యలను చెప్పి పరిష్కారం కోరితే అయిపోయేది. కానీ జేఏసీ పేరుతో చేస్తున్నారు. కార్మిక సంఘాల అంశం కార్మిక చట్టంలో ఉండవచ్చు. కార్మిక నాయకత్వ చట్టాలు ఏమున్నాయో తెలియదు. చర్చలకు ఆహ్వానిస్తున్నామని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కానీ సంఘాల పేరు మీద మేం ఏం చేసినా చెల్లుతుందని అనుకుంటే ప్రభుత్వం ఎప్పుడు ప్రభుత్వమే అన్నారు.

బీఆర్ఎస్ కుట్ర:

ఆర్టీసీ సమ్మె బీఆర్ఎస్ నాయకుల కుట్ర అని ఆరోపించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు హరీశ్ రావు ఈ కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రాక్షసానందం పొందేందుకు ఎంతటికైనా దిగజారుతామనుకుంటే అది వారి ఖర్మ అన్నారు. ఇటీవల జగిత్యాల సభలో మహా లక్ష్మీ ప్రయాణం కేసీఆర్ అవహేళన గా మాట్లాడారు. వెంటనే ఆర్టీసీపై కుట్రలో భాగంగానే గతంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్న హరీశ్ రావు సమ్మె పై కార్మికులను ప్రోత్సహించారు. మహా లక్ష్మీ పథకాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సకల జనుల సమ్మె బీఆర్ఎస్ కోసం చేసింది కాదని తెలంగాణ కోసం చేసిందన్నారు.

# కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట

## పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి





ఇక నివేదిక తయారుచేసే సమయంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని కోర్టు అభిప్రాయపడింది. సెక్షన్ – 8 కింద నోటీసులు ఇవ్వకుండా నిరాధర ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని తెలిపింది. నివేదిక ఆధారంగా పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీకోవద్దని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా ఇదే కేసులో పిటిషన్లు దాఖలు చేసిన మాజీ సీఎస్ ఎస్కే జోషీతో పాటు నాటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు కూడా ఊరట లభించినట్లైంది.

విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. తమ క్లయింట్లను నివేదిక రూపొందించే సమయంలో సాక్షులుగానే వివరాలు అడిగారని కోర్టుకు తెలిపారు. తీరా చూస్తే.. తన క్లయింట్లు తప్పు చేసినట్లుగా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. కమిషన్ ఎంక్వైరీ యాక్ట్ -1952 (సెక్షన్-8బి) (సెక్షన్-8సి) ప్రకారం.. ఎవరినైనా సాక్షులుగా విచారించినప్పుడు వారిపై ఎలాంటి అభియోగాలు మోపకూడదని గుర్తు చేశారు. ఒకవేళ ఆ అభియోగాలు నిజమైతే వేరుగా ఒక్కొక్కరికి నోటీసు విచారించాల్సి ఉంటుందని పిటిషనర్ల తరఫు న్యాయవాది ధర్మాసనానికి వివరించారు.

కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించి బ్యారేజీల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవో నెం.6 సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు స్మితా సభర్వాల్, ఎస్కే జోషిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. ఈ మేరకు కేసీఆర్, హరీశ్‌రావుతో పాటు స్మితా సబర్వాల్, ఎస్కే జోషిలకు కూడా కోర్టు ఊరట కల్పించింది.

# 2034 నాటికి హైదరాబాద్ 'నెట్ జీరో సిటీ'..

## ధరిత్రి దినోత్సవ వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక పిలుపు




న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): ప్రకృతిని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం జీవరాశి మనుగడకు అత్యంత ఆవశ్యకమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సందేశమిస్తూ, 2034 నాటికి హైదరాబాద్‌ను కర్బన ఉద్గార రహిత నగరంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చిన ఆయన, పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణలో మూడు జోన్ల వారీగా 'గ్రీన్ స్ట్రాటజీ'ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించడం, ఎలక్ట్రిక్ వాహనాలను భారీగా ప్రోత్సహించడం మరియు గ్రీన్ ఎనర్జీ వినియోగం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం వివరించారు. హరిత వనాల పెంపు, చెరువుల పరిరక్షణతో పాటు మూసీ నది పునరుద్ధరణ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల ద్వారా పర్యావరణ సుస్థిరతను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చడం ద్వారా భావి తరాలకు స్వచ్ఛమైన తెలంగాణను అందించడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మళ్లీ జనంలోకి గులాబీ బాస్..జిల్లాల పర్యటనలకు రెడీ



న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఇక నుంచి ప్రజల్లో ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జగిత్యాల సభతో ప్రజల్లోకి వచ్చిన కేసీఆర్.. ఇక నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల సభతో వచ్చిన మైలేజీతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేండ్లు పూర్తవుతున్నందునా.. ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చామని.. ఇక ఊరుకునేది లేదంటూ ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు పార్టీని సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

పార్టీ బలోపేతం, భవిష్యత్ వ్యూహాలపై దృష్టి సారిస్తూ ఈ నెల 27న మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ముఖ్య సమావేశాన్ని కేసీఆర్ నిర్వహిస్తున్నారు. అదే రోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవం కావడం.. రజతోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమాన్ని సైతం నిర్వహించనున్నారు. పార్టీ రజతోత్సవ సంబురాల ముగింపును పురస్కరించుకుని కేసీఆర్ అధ్యక్షతన ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి పార్టీకి చెందిన ముఖ్య నేతలందరినీ ఆహ్వానించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లను సైతం ఈ భేటీకి ఆహ్వానించినట్టు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

పార్టీ సంస్థాగత బలోపేతంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించారు. అందులో భాగంగానే 27న నిర్వహిస్తున్న ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నది. ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వాల పునరుద్ధరణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ కేడర్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, సభ్యత్వ నమోదు ప్రక్రియను ఏ విధంగా వేగవంతం చేయాలి అనే విషయాలపై దిశానిర్దేశం చేయనున్నారు. వీటితోపాటు ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపైనా స్పష్టత రానుంది. జిల్లా, మండల స్థాయిలోనూ పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించడం, నాయకత్వాన్ని చురుకుగా మార్చడం వంటి అంశాలు ఎజెండాలో ఉండనున్నాయి. కొత్త సభ్యులను ఆకర్షించడం, యువతను పార్టీలోకి తీసుకురావడం, గ్రామస్థాయి వరకు పార్టీ విస్తరణ జరగాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించే దిశగా కేసీఆర్ పలు సూచనలు ఇస్తారని తెలిసింది. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్. ప్రతిపక్షాలపై దూకుడు పెంచడం, ప్రజా సమస్యలపై మరింతగా స్పందించడం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి.

అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. అందులో భాగంగానే అన్ని జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని ప్రణాళికలు చేస్తున్నట్టు తెలిసింది. ఈ సభల ద్వారా పార్టీ శక్తిని ప్రదర్శించడంతో పాటు ప్రజలతో నేరుగా మమేకం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బహిరంగ సభలు పార్టీకి మళ్లీ ఉత్సాహాన్ని నింపే అవకాశమున్నదని నేతలు భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా వచ్చే నెల మొదటి వారంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బహిరంగ సభను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది.

# ప్రియుడిని సజీవదహనం చేసిన ప్రియురాలు



న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): ప్రేమించిన యువకుడిని ఇంట్లో ఎవరూ లేరని పిలిచి పెట్రోల్ పోసి తగలబెట్టింది ఓ ప్రియురాలు. ఈ షాకింగ్ ఘటన బెంగళూరులోని బైదరహళ్లిలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక టెలికాం స్టోర్‌లో పనిచేసే ప్రేరణ (27), అదే స్టోర్‌లో పనిచేసే కిరణ్ గత ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే, ఈ మధ్య కాలంలో కిరణ్ తనను పట్టించుకోవడం లేదని, సరిగ్గా అటెన్షన్ ఇవ్వడం లేదని ప్రేరణ కక్ష పెంచుకుంది. ఈ క్రమంలోనే అతడిని అంతమొందించాలని పథకం వేసిన నిందితురాలు, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి కిరణ్‌ను రమ్మని పిలిచింది. వెస్ట్రన్ స్టైల్‌లో కొత్తగా ప్రపోజ్ చేస్తానని నమ్మబలికి, కిరణ్‌ను బెడ్‌కు తాళ్లతో కట్టేసి, కళ్లకు గంతలు కట్టింది.

ఏం జరుగుతుందో కిరణ్ ఊహించేలోపే, ప్రేరణ అతడిపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. మంటల్లో చిక్కుకున్న కిరణ్ ఆర్తనాదాలు చేయడంతో గమనించిన స్థానికులు తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లారు. కానీ, అప్పటికే కిరణ్ తీవ్ర గాయాలతో సజీవదహనమయ్యాడు. అత్యంత కిరాతకమైన విషయం ఏమిటంటే, కిరణ్ మంటల్లో కాలిపోతున్న దృశ్యాలను ప్రేరణ తన మొబైల్‌లో వీడియో తీసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన బైదరహళ్లి పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు



న్యూస్ డెస్క్, 22 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆలయ ద్వారాలు మంగళవారం ఉదయం సరిగ్గా 8 గంటలకు భక్తుల దర్శనం కోసం తెరుచుకున్నాయి. అక్షయ తృతీయ శుభ ఘడియల్లో వేద మంత్రోచ్చారణలు, శంఖారావాల మధ్య బాబా కేదార్‌నాథ్ ఆలయ కపాటాలు తెరుచుకోవడంతో చార్‌ధామ్ యాత్రలో కీలక ఘట్టం ప్రారంభమైంది. ఈ మేరకు ఆలయాన్ని దాదాపు 51 క్వింటాళ్ల వివిధ రకాల స్వదేశీ, విదేశీ పూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. ఉఖీమఠ్‌లోని ఓంకారేశ్వర ఆలయం నుంచి బాబా పంచముఖి ఉత్సవ విగ్రహం మంగళవారమే కేదార్‌నాథ్ ధామ్‌కు చేరుకుంది. ఆలయ ద్వారాలు తెరుచుకున్న సమయంలో వేలాది మంది భక్తులు చేసిన 'హరహర మహాదేవ్', 'జై కేదార్' నినాదాలతో హిమాలయ పర్వత శ్రేణులు మార్మోగిపోయాయి.

రికార్డు స్థాయిలో భక్తుల నమోదు..

ఈ ఏడాది చార్‌ధామ్ యాత్ర కు గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తుల నుంచి భారీ స్పందన కనిపిస్తోంది. కేదార్‌నాథ్‌తో పాటు బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి దర్శనం కోసం ఇప్పటి వరకు 14.5 లక్షల మందికి పైగా భక్తులు ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా కేదార్‌నాథ్ మార్గంలో ఇంకా మంచు కురుస్తున్న నేపథ్యంలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంది. అదేవిధంగా యమునోత్రి, గంగోత్రి ధామ్‌ల దర్శనం కూడా ప్రారంభం కావడంతో ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర సందడి నెలకొంది.

# ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

## అత్తాపూర్‌లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం



ఇది కద నిజం,అత్తాపూర్: భారత ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య మాట్లాడుతూ ఖర్గే గతంలో కూడా పలుమార్లు హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని, ఇప్పుడు సాక్షాత్తూ దేశ ప్రధానిపై అవాకులు చవాకులు పేలడం శోచనీయమని మండిపడ్డారు. తక్షణమే ఖర్గే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విజయ్ కిరణ్, జి. రాజు, వెంకట్ రెడ్డి, శశికాంత్ శర్మ, విజయ స్వామి, అమర్నాథ్ రెడ్డి, ముఖేష్, శ్రీను, సంతోష్, బాలకృష్ణ, వెంకటేష్, రవీందర్ రెడ్డి, పి. సుధాకర్ రెడ్డి తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్టిగిద్దలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పూజా కార్యక్రమం

## పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఇది కద నిజం,నవాబ్‌పేట్: మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు గ్రామాల్లో ఇలాంటి ఆలయాల పునర్నిర్మాణం జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఘనపురం ప్రసాద్, సర్పంచ్ నరసింహులు, ఉప సర్పంచ్ మల్లేష్ పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, దయాకర్ రెడ్డి, బందయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మల్లేశం, అనిల్, సందీప్, సత్యనారాయణ మరియు చిట్టిగిద్ద గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# పుష్కర ఘాట్లను సందర్శించిన రాజమండ్రి కలెక్టర్, జిల్లా ఎస్పీలు.



రాజమహేంద్రవరం ( ఇది కద నిజం): 2027 వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పరిశీలనకు అధికారి అంతరంగ ముప్రమత్తమైంది. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఘాట్ల పరిశీలనపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్ తో కలిసి కొవ్వూరు పరిధిలోని గోదావరి ఘాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.గోష్పాద ఘాట్ నుంచి సుబ్రహ్మణ్య స్వామి ఘాట్ వరకు ఘాట్ల అనుసంధానంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మొత్తం 1200 మీటర్ల మేర ఏకరీతి ఘాట్ అభివృద్ధి చేస్తే భక్తులకు సౌకర్యంగా పుణ్యస్నానాలు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 2027 పుష్కరాలకు తక్కువ సమయం మాత్రమే ఉండటంతో వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. తాత్కాలిక ఘాట్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలు గుర్తించి, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా బారికేడింగ్, చర్యలు కచ్చితంగా చేపట్టాలని ఎస్పీ నరసింహ కిషోర్ పేర్కొన్నారు.రాజమండ్రి వైపుతో పాటు కొవ్వూరు వైపున కూడా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులు స్పష్టం చేశారు.

# కార్వాన్‌లో తాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలి: ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



ఇది కద నిజం,హైదరాబాద్: వేసవి కాలంలో హైదరాబాద్ నగరాసిలకు, ముఖ్యంగా కార్వాన్ నియోజకవర్గ ప్రజలకు తాగునీటి కొరత కలగకుండా ప్రభుత్వం మరియు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ షేక్‌పేట్ ఫిల్టర్ కేంద్రాన్ని సందర్శించి, నీటి సరఫరా మరియు నిల్వ సామర్థ్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వాటర్ బోర్డ్ (ఎవీఔూదీ) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, వేసవిలో పెరిగే నీటి డిమాండ్‌ను తట్టుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.

ముఖ్యంగా నీటి ఎద్దడి అధికంగా ఉన్న ప్రాంతాలు, కాలుష్య ప్రభావానికి గురవుతున్న లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. మసీదులు, దేవాలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం ఉచిత నీటి ట్యాంకర్ల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ప్రతిరోజూ కనీసం 5 ట్యాంకర్లను నిరంతరం అందుబాటులో ఉంచి, ఉదయం నుండి సాయంత్రం వరకు సరఫరా సాగేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ౣ×వీ×వీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జలమండలి అధికారులు పాల్గొన్నారు.

# అమలాపురంలో బీసీ కార్పొరేషన్ ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం పై వివాదం..




అమలాపురం (ఇది కద నిజం)ఏప్రిల్:22 అమలాపురం పట్టణంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ సెంటర్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంపై ప్రశ్నించిన మహిళలను అధికారి శ్రీనుబాబు టార్గెట్ చేసి, వారిని ఆన్‌లైన్ పరీక్ష నుంచి తొలగించారని మహిళలు ఆరోపిస్తున్నారు.

వాస్తవానికి, ఈ సెంటర్‌లో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తూ, తర్వాత రుణాలు మంజూరు చేస్తున్నారు. అయితే, ఏలిమ్ ఐటీఐలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో 10 మంది మహిళలు అమలాపురం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

దీనిపై వ్యక్తిగత కక్ష పెట్టుకున్న బీసీ కార్పొరేషన్ అధికారి శ్రీనుబాబు, వారి హాజరు సరిపోలేదని చెప్పి పరీక్షకు హాజరు కాకుండా చేశారని మహిళలు ఆరోపిస్తూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# 26 న తిరుపతి లో భారీ కార్మిక మహా ప్రదర్శన..



రాజమండ్రి ( ఇది కద నిజం) ఏప్రిల్:22 : ఏప్రిల్ 26 నుండి 28 వరకు తిరుపతి జరిగే ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని , ప్రపంచ కార్మిక సోషలిస్ట్ నాయకుడు వి ఐ లెనిన్ 156 జయంతి సందర్భంగా బుధవారం ఏఐటీయూసీ తూర్పు గోదావరి జిల్లా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి లో బైక్ ర్యాలీ జరిగింది.

అంతకుముందు సీపీఐ కార్యాలయం లో వి ఐ లెనిన్ 156 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ ర్యాలీ శ్యామల సెంటర్, మెయిన్ రోడ్, కోటగుమ్మం, దేవీచౌక్ మీదుగా కంబాల చెరువు వరకు చేరుకుంది. ఈ సందర్భంగా మధు , మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తిరుపతి లో భారీ ప్రదర్శన బహిరంగ సభ జరగనున్నదని మొదట ప్రదర్శన ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభమవుతుందని ఇందిరా మైదాన గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరిగినని ఆయన తెలియజేశారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని ప్రదేశాల్లో నష్టపరహారాలు, పర్మినెంట్ కార్మికులకు డిఏలు, సరెండర్ లీవులు బిల్లులు, చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై తిరుపతి ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ పోరాటానికై వేదిక కానున్నాయని ఆయన అన్నారు. కార్పొరేటర్లకు అనుకూలత కార్మికుల వ్యతిరేకత నరేంద్ర మోడీ నిరంకుశ మొండు వైఖరి విడనాడాలని కార్మికుల వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని కార్మికులు పక్షాన నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని తిరుపతిలో 26 జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలు హమాలీ, మున్సిపల్ భవన నిర్మాణ,మెడికల్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, స్కూల్స్ పేపర్స్, గ్రామీణ ఉపాధి కూలీలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# దేవవరపు రాజబాబు ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నికల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవాభావి నాయకుడు దేవవరపు రాజబాబు ఎంసీ మెంబర్‌గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనపై సభ్యులు ఉంచిన అపార విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. అనకాపల్లి జిల్లా పాయకరావు పేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన రాజబాబు, వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక సేవలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు. సాధారణ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే ఆయన, పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ అందరి అభిమానాన్ని సంపాదించారు.నిజాయితీ, నిబద్ధత, సేవా దృక్పథంతో ముందుకు సాగే రాజబాబును మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆయన నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. సభ్యుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి, ప్రాంత ప్రగతే లక్ష్యంగా ఆయన కృషి కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.రాజబాబు విజయంపై పలువురు పారిశ్రామికవేత్తలు,రాజకీయ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వైసీపీ నాయకుల ఆందోళన



విశాఖ( ఇది కద నిజం): ఋషి కొండ గీతం యూనివర్శిటీ లో ఎస్సి ఎస్టి విద్యార్థులకు ఫీజులు 25% రాయితీ కల్పించాలని. గీతం అక్రమించుకున్న ప్రభుత్వ భూములను కాపాడాలని ర్యాలీ పెద్ద ఎత్తున వై కాప నాయకులు నిర్వహించారు.గీతం యూనివర్శిటీ గేటు ముందు బైఠాయించి ఆందోళన చేశారు .మాజీ మంత్రి గుడివాడ అమర్ నాద్,జిల్లా అధ్యక్షుడు కెకె రాజు..కార్యకర్తలు పాల్గొన్నారు

# నడకపై పన్ను రద్దు చేయాలి




విశాఖపట్నం ( ఇది కద నిజం): రాష్ట్ర కూటమి ప్రభుత్వం గ్రేటర్ విశాఖలో నడకపై పన్ను విధించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. తక్షణమే ఈ పన్నును రద్దుచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేసారు.

వాకర్స్ పైన, క్రీడాకారుల పైన పన్నులు వేయడాన్ని నిరశిస్తూ బుధవారం ఉదయం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఎదుట సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ పాలన తుగ్లక్ పాలనను మించిపోతుందని ఎద్దేవాచేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకొని పన్ను వేయడం సిగ్గుచేటన్నారు. స్మార్ట్ సిటీలో పేద, మధ్యతరగతి ప్రజలు ప్రతి సేవకు పన్నులు చెల్లించడమేనా అని ప్రశ్నించారు. నడిచే దానికి పన్నువేయడం దేశంలో ఎక్కడా లేదన్నారు. నగరంలో పార్కులు, ఇండోర్ స్టేడియంలు, కళ్యాణ మండపాలన్నీ ప్రైవేట్ వ్యక్తులకు దారాధత్తం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్పొరేషన్ నడుపుతున్న పార్కుల్లోనూ, స్టేడియంలో యూజర్ ఛార్జీలు విధించి ప్రైవేట్ వారికి పిపిపి పేరుతో కట్టబెడుతున్నారు. ఇప్పటికే ప్రజలపైన విద్యుత్ చార్జీలు, ఇంటిపన్నులు, ఖాళీస్థలాల పన్నులు, నీటి మీటర్లు, విద్యుత్ స్మార్ట్ మీటర్లు వంటి వాటిపై భారాలు వేసి పేద, మధ్యతరగతి ప్రజల ముక్కిపిండి వసూలు చేస్తున్నారన్నారు. అదిచాలక చంద్రబాబు తమ ఆరోగ్యాల రక్షణకోసం ఉదయం, సాయంత్రం నడిచే వాకర్స్ పైన పన్ను విధించడం సరైందికాదు. తక్షణమే ఈ యూజర్ భారాలు రద్దుచేయాలి. లేని పక్షంలో ప్రజాగ్రాహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి వి. కృష్ణారావు, నాయకులు కె. కుమార్, ఎల్.జె. నాయుడు, వాకర్స్ సత్య, అర నాద్ సత్యన్నారాయణలు పాల్గొ న్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

## పేద ప్రజలను అదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



నెల్లూరు జిల్లా (రాపూరు):-నెల్లూరు జిల్లా రాపూరు తెలుగు గంగా అతిథి గృహం నందు వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. రాపూరు,కలువాయి,సైదాపురం మండలాలకు సంబంధించిన 24 మందికీ గాను 22 లక్షల 80వేల రూపాయల నగదును ఎమ్మెల్యే అర్హులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా అర్హులకు సాయని పారదర్శకంగాఅందిస్తున్నామని, ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోటమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వం పాలనలోరాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పుష్కలంగా అందిస్తున్నామని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ. సి.యస్.అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, టి

యన్.ప్రసాద్ నాయుడు,యం.యం.టి. మధు రెడ్డి, రాపూరు పట్టణం తెదేపా అధ్యక్షులు ఏదోటి కోటినాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు, రఘురాం రెడ్డి, షేక్ ముక్తార్, పచ్చిగలరత్నం, మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్

## ‘కొరియన్ కనకరాజు’లో మెర్లపాక గాంధీ ఒరిజినల్ టచ్

తెలుగు సినిమా పరిశ్రమలో తక్కువ కాలంలోనే మంచి గుర్తింపును సంపాదించుకున్న దర్శకులలో మేర్లపాక గాంధీ ఒకరు. ఈయన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ చిత్రంతో దర్శకుడిగా కెరీర్‌ను ప్రారంభించి, మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత ఎక్స్ ప్రెస్ రాజా చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ రెండు చిత్రాల విజయాలతో ఈయన క్రేజ్ ఒక్కసారిగా పెరిగింది. అయితే, ఆ తర్వాత ఈయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలు వరుసగా ఫెయిల్యూర్ అవుతూ వచ్చాయి. ప్రస్తుతం ఈ యువ దర్శకుడు వరుణ్ తేజ్ హీరోగా రూపొందుతున్న కొరియన్ కనకరాజు చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు.

ఈ మూవీ నుండి ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. మేర్లపాక గాంధీ కామెడీని అద్భుతంగా పండించగల దర్శకుడు. ఈయన మొదటి రెండు చిత్రాలలో కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను విపరీతంగా అలరించాయి. ఇక కొరియన్ కనకరాజు చిత్రంలో కూడా అద్భుతమైన కామెడీ సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమాలోని ఒక కామెడీ సన్నివేశం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకునే విధంగా రూపొందించినట్లు సమాచారం. మరి ఈ సినిమాతో అయినా మేర్లపాక గాంధీ మంచి హిట్ అందుకొని మళ్లీ ఫామ్‌లోకి వస్తాడేమో చూడాలి.







## భారీ సెట్‌లో ‘కల్కి 2’ ఇంటర్వెల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దిశా పటాని హీరోయిన్‌గా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ‘కల్కి 2898 ఏడి’ చిత్రం ఏ స్థాయి విజయాన్ని సాధించిందో మనందరికీ తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్ కీలక పాత్రల్లో నటించగా, కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించాడు. ఈ మూవీ 1000 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి భారీ విజయాన్ని అందుకుంది. ఇలా భారీ విజయం సాధించిన సినిమా కావడంతో, ఈ మూవీ సీక్వెల్‌పై ఇండియా వ్యాప్తంగా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

ఇప్పటికే ఈ సీక్వెల్ షూటింగ్ ప్రారంభమైంది. కొన్ని రోజుల క్రితం జరిగిన షెడ్యూల్‌లో ఈ మూవీ బృందం అమితాబ్ బచ్చన్ పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ బృందం ఈ సినిమాకు సంబంధించిన ఇంటర్వెల్ సన్నివేశాలను ఒక ప్రత్యేకమైన భారీ సెట్లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కూడా పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్ర మొదటి భాగాన్ని అత్యంత గ్రాండ్ గా రూపొందించిన సంగతి తెలిసిందే. అందుకు ఏమాత్రం తగ్గని రీతిలో ఈ సినిమా రెండవ భాగాన్ని కూడా నాగ్ అశ్విన్ భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.



## ‘పెద్ది’లో శృతి హాసన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ‘పెద్ది’ సినిమా షూటింగ్‌ను శరవేగంగా ముగించే పనిలో ఉన్నారు. ‘ఉప్పెన’ డైరెక్టర్ బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఒక అదిరిపోయే గాసిప్ బయటకు వచ్చింది. ఏంటంటే ఈ చిత్రంలో వచ్చే ఒక స్పెషల్ సాంగ్ కోసం ఇప్పటికే చాలా మంది హీరోయిన్ ల పేర్లు వినపడగా.. తాజాగా గ్లామర్ డాల్ శృతి హాసన్ ను ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే రామ్ చరణ్ – శృతి హాసన్ ‘ఎవడు’ సినిమాలో జంటగా నటించారు.. ఇందులో ‘పింపుల్ డింపుల్’ పాటలో వీరిద్దరి కెమిస్ట్రీ, డ్యాన్స్ మూవ్స్ థియేటర్లను ఊపేశాయి. ఇప్పుడు చాలా కాలం తర్వాత ‘పెద్ది’ కోసం ఈ హిట్ జోడీ మళ్ళీ కలుస్తుండటం విశేషం. ఇప్పటికే ఈ సాంగ్ కోసం పలువురు హీరోయిన్ల పేర్లు (సమ్యుక్త మీనన్ వంటి వారు) వినిపించినా, చివరికి శృతి హాసన్ వైపే మేకర్స్ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో విషయం. సాధారణంగా రెహమాన్ ఇచ్చే మెలోడీలే కాకుండా, ఆయన ఇచ్చే ఫోక్ లేదా మాస్ బీట్స్ కూడా చాలా పవర్ ఫుల్ గా ఉంటాయి. ఇప్పుడు శృతి హాసన్ కోసం ఆయన ఒక అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని, ఈ పాటలో చరణ్ – శృతి కలిసి చేసే డ్యాన్స్ ‘పెద్ది’ సినిమాకే మేజర్ హైలైట్ అవుతుందని టాక్. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## ప్లాన్ ప్రకారం వస్తే విజయమే!



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న ‘ది ప్యారడైజ్’ సినిమాపై అంచనాలు డే బై డే పెరిగిపోతున్నాయి. ‘దసరా’ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ కాగా.. ఇందులో నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ కూడా సినిమాను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్డేట్ వచ్చింది. ప్రస్తుతం ‘ది ప్యారడైజ్’ షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఎక్కువ భాగం చిత్రీకరణ పూర్తవగా, ఇంకొద్ది రోజుల పనితో షూట్ ముగియనుంది. ఆగస్టు 2026 రిలీజ్ లక్ష్యంగా టీమ్ ముందుకెళ్తుండగా, పోస్ట్ ప్రొడక్షన్‌కు సరిపడ సమయం కూడా ఉంది. ప్లాన్ ప్రకారం విడుదలైతే నానికి మరో విజయావకాశం కనిపిస్తోంది అంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతుంది. కాగా.. ఈ భారీ యాక్షన్ డ్రామాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. కయ్యదు లోహర హీరోయిన్‌గా నటిస్తుంది. ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో విడుదల కానుంది.